# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## బోయకొండకు పోటెత్తిన భక్తజనం

బోయకొండ(చౌడేపల్లి), జూన్ 15 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. వేసవి సెలవులు ముగిసినప్పటికీ రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణాల నుంచి అధిక సంఖ్యలో యాత్రీకులు తరలివచ్చారు. కొండ దినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చక, వేదపండితులు అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబర్ పర్యవేక్షణలో అధికార, అర్చక, సిబ్బంది భక్తులకు సేవలందించారు.

## వెంకన్న దర్శనానికి 20గంటలు

తిరుమల, జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:



వేసవిసెలవులు ముగింపు.. వారాంతంతో ఇష్ట దైవమ్ వేంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. భారీగా భక్తులు తమిళనాడు, కర్నాటక, తెలుగు రాష్ట్రాలు, మహారాష్ట్ర నుండి తరలి రావడంతో తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ లు నిండి సేవాసదన్ వరకు ఉన్నాయి. శ్రీవారి దర్శనానికి ఆదివారం సాయంత్రానికి 20గంటలు సమయం కేటాయిస్తున్నారు.

## అవసరం ఉన్నా అందుబాటులోకి రాలేదు!?

### కొండపై వృధాగా విద్యుత్ ఛార్జింగ్ పరికరాలు



ప్రభాతవార్తప్రతినిధి–తిరుమల:

పర్యావరణ పరిరక్షణ,కాలుష్యనియంత్రణకు తిరుమలకు విద్యుత్‌తో నడిచే వాహనాలకు అవసరమైన ఎలక్ట్రిక్ (ఈవి)ఛార్జింగ్ స్టేషన్‌ను టిటిడి ఆరునెలల క్రిందట ఏర్పాటుచేసింది. దీనివాడకం ఎంతో అవసరమున్నా ఈ పరికరాలను అమర్చి ఆ తరువాత విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో అలాగే వృధాగా ఉండి నిరుపయోగంగా మారాయి. ఎలక్ట్రిక్ వాహనాలకు అవసరమైన విద్యుత్‌ఛార్జింగ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టిటిడి తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనం సమీపంలో అమర్చింది. ఈ ప్రాంతం యాత్రికుల వాహనాలకేగాక అటు టిటిడి వాహనాలకు, ఇటు ఆర్టీసి వాహనాలకు అనుకూలం. ప్రతిరోజూ తిరుమలకు దేశం నలుమూలల నుండి 20వేల వరకు నాలుగుచక్రాల వాహనాలు, మరో ఐదువేలవరకు ద్విచక్రవాహనాలు వస్తున్నాయి. ఇప్పటికీ చాలావరకు వాహనాలను విద్యుత్‌తో నడిచేవి టిటిడి ,ప్రైవేటు వ్యక్తులు వినియోగిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పదేళ్ళక్రిందటి వాహనాలను తిరుమల ఘాట్‌లో నడపరాదని ఇప్పటికే అటు రవాణాశాఖ ఇటు టిటిడి,పోలీసులు నిర్ణయించారు. పాత,కాలంచెల్లిన వాహనాల వల్ల కాలుష్యం శాతం పెరిగిపోయిందనేది శాస్త్రవేత్తల ఆందోళన. ఈ నేపథ్యంలో గత మూడు సంవత్సరాలుగా టిటిడిలో చాలావరకు విద్యుత్‌తో నడిచే వాహనాలు నడుపుకుంటున్నారు. టిటిడిలో కొండపై ద్విచక్రవాహనాలు కూడా విద్యుత్‌తో నడిచేవి వాడుతున్నారు. ఇందుకు అవసరమైన ఎలక్ట్రిక్ ఛార్జింగ్‌ను సమకూర్చుకున్నారు. కానీ దీని వినియోగంలోకి తీసుకురావడంలో టిటిడి అధికారులు విఫలమయ్యారు. కొండపై ఎక్కడా ప్రైవేటు వ్యక్తులు ఇలాంటివి నిర్వహించడానికి వీల్లేదు. పైగా ఆయిల్ కార్పొరేషన్‌లు కూడా విద్యుత్ ఛార్జింగ్‌పాయింట్లు ఏర్పాటుపై దృష్టి పెట్టలేదు. గత ఆరునెలల క్రిందట టిటిడికి అందిన విజ్ఞప్తులతో టిటిడి స్వయంగా విద్యుత్ చార్జింగ్ పాయింట్ స్టేషన్‌ను అమర్చింది. అయితే విద్యుత్ కనెక్షన్ ఇచ్చి అందుబాటులోకి తీసుకురావడంలో ముమూర్తం ఖరారుకాలేదు. ఎలక్ట్రిక్ వాహనాలకు ఛార్జింగ్ కోసం తిరుమలలోని కౌస్తుభం వద్ద లెవల్ 1,లెవల్ 2 ,డిసి ఫాస్ట్ ఛార్జింగ్,వాహనం బ్యాటరీ సామర్థ్యం బట్టి గంట,రెండు,మూడుగంటల సమయం ఛార్జింగ్ చేయాల్సి వుంటుంది. వినియోగంలోకి తీసుకురావాలని యాత్రికులు కోరుతున్నారు.

## వైభవంగా ప్రసన్న వేంకటేశ్వరునికి చక్రస్నానం

### న ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



వడమాలపేట, జూన్ 14 ప్రభాతవార్త:

అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చక్రస్నానంతో వైభవంగా జరిగింది. వేకువ జామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్యకైంకర్యాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 8 గంటలకు పల్లకి ఉత్సవం జరిగింది. శ్రీనివాసుడు ఉభయదేవేరులతో పల్లకిలో కొలువుదీరి మాడవీధుల్లో విహరించారు. 9 గంటలకు తిరిగి వాహన మండపం చేరుకున్న స్వామివారికి ఉభయదేవేరులకు స్నపన తిరుమంజనం గావించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం జరిగింది. ఉదయం 10.30 గంటలకు స్వామివారితో పాటు చక్రతాళ్వారుకు చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి తరలివచ్చిన భక్తులు స్వామివారితో పాటు పుష్కరిణీలో స్నానం చేసి మోక్షం పొందారు. సాయంత్రం 6 గంటలకు నవసంది, మాడవీధి ఉత్సవం నిర్వహించారు. 7 గంటలకు ధ్వజావరోహణం కార్యక్రమం నిర్వహించారు. అర్చక బహుమానంతో అప్పలాయగుంటలో వార్షిక బ్రమ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్, కంకణ బట్టర్ తిప్పయాచార్యులు, రమణాచార్యులు, వేద పండితులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యం..సౌభాగ్యం.. ఆనందం ప్రభుత్వ లక్ష్యం

### ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

### కంగుందిలో భారీ ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం .. రెండువేలమంది హాజరు !!



.కంగుందిలో రెండువేల మందితో యోగాంధ్ర కార్యక్రమం

కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, సౌభాగ్యం, ఆనందం సిఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. ఆదివారం పర్యాటక, సాంస్కృతిక శాఖల అధ్వర్యంలో కుప్పం చరిత్రకు మూలాధారమైన కంగుంది గ్రామంలో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ నేడు ఎన్నో ప్రపంచ దేశాలు యోగాను అలవాటు చేసుకుంటున్నాయన్నారు. యోగాతో మానసిక, శారీరక ఉల్లాసం కలగడంతో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుందన్నారు. యోగాకు వయసుతో నిమిత్తం లేదన్నారు. యోగా ద్వారా మానసిక ఏకాగ్రత సైతం సాధించవచ్చన్నారు. యోగా అనేది ప్రాచీనమైనదన్నారు. ఇది భారతీయుల ఆరోగ్య రహస్యానికి ఓ మంచి సాధన కార్యక్రమం అన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈనెల 21వతేది వరకు యోగాంధ్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈనెల 21న వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగాదినోత్సవంకు ప్రధాని నరేంద్రమోడీ, సిఎం చంద్రబాబునాయుడు హాజరవుతారన్నారు. తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు మాట్లాడుతూ యోగాతో అరవై ఏళ్ల వయసు ఉన్న వారు కూడా ఇరవై ఏళ్ల వయసులో చేసే పనులు చేస్తారన్నారు. యోగా అనేది మానవుడికి ఎంతో ముఖ్యమన్నారు. రోజూ పది నిమిషాల పాటు యోగాకు సమయం కేటాయిస్తే చక్కటి ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా దాదాపు రెండు వేలమందితో యోగా గురువులు యోగాసనాలు వేయించారు. పండగ వాతావరణంలో ఈ కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారులు గౌరి, డా॥ రమణ ప్రసాద్, డిఎస్‌డిఒ బాలాజీ, ఆర్డీఓ శ్రీనివాసులురాజు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, ఎంపిడిఒ విజయదత్, తహశీల్దార్ చిట్టిబాబు, రాష్ట్ర విద య, మౌలిక వసతుల కార్పోరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, డా॥ చొక్కలింగం, నేతలు సాంబశివం, డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, కన్నన్, ధనశేఖర్, దివాకర్, షరీఫ్, మునాఫ్, తిరుపతి, మంజునాథ్, జనసేన నరేష్, బిజెపి తులసినాథ్‌లు పాల్గొన్నారు.

## దొంగతనానికి వచ్చి శవమయ్యాడు!

### ఇది దొంగల ముఠా పనే అంటున్న విద్యుత్‌శాఖ అధికారులు



విద్యుత్ తీగలపై వేలాడుతున్న మృతదేహం

కోట, జూన్ 15 ప్రభాతవార్త

కోట మండలం తిన్నెలపూడి పంచాయతీ పరిధిలోని గమళ్లపాలెం సమీపంలో ఓ వ్యక్తి విద్యుత్ స్తంభం తీగలపై వేలాడుతూ మృత్యువాత పడ్డాడు. గ్రామస్థులు ఆదివారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ పవన్‌కుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో మృతుడుది ఏ ఊరు, ఎందుకొచ్చాడనే కోణంలో వివరాలు సేకరిస్తున్నారు. కాగా, శనివారం రాత్రి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దొంగలించే క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడని రైతులు ఆరోపిస్తున్నారు. ఇతనితో పాటు మరో కొంతమంది దొంగల ముఠా ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగలించేందుకు రాగా, అతను చేతులు తగిలి చనిపోవడంతో మిగతావారు అక్కడ నుంచి పరారై ఉంటారని రైతులు అనుమానిస్తున్నారు. కాగా, రెండురోజులు క్రితం మండల పరిధిలోని చిట్టేడు, వజ్జావారిపాలెం గ్రామాల్లోని పొలాల్లో రైతు ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు అపహరించారని విద్యుత్ శాఖ ఏడీ చిన్నయ్య చెప్పారు. ఆ క్రమంలోనే ఈ ముఠాలో ఒకరు ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకెళ్లే క్రమంలో ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డారని ట్రాన్స్‌కో ఏఈ శశికళ అనుమానం వ్యక్తం చేశారు. గత కొన్నిరోజులుగా వాకాడు సర్కిల్ పరిధిలోని చిట్టమూరు, కోట మండలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలించే ముఠా సంచరిస్తోందని ఆయా గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఆ దిశగా దొంగతనాలను అరికట్టాలని కోరుతున్నారు.

## నీట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థినికి రోజా ప్రశంస

### విద్యా ఖర్చులు భరిస్తున్న మాజీ మంత్రి

విజయపురం, జూన్ 15 ప్రభాతవార్త :



వైద్య విద్యకు సంబంధించి నీట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనపరిచిన మండలంలోని ఆలపాకం గ్రామానికి చెందిన విద్యార్థిని జయశ్రీని పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా ప్రశంసించారు. ఆదివారం గ్రామంలోని విద్యార్థిని ఇంటికి ఆమె వెళ్లి తల్లితండ్రులు రంగనాథ రెడ్డి దంపతులకు అభినందనలు తెలిపారు. ఇటీవల నీట్ పరీక్షలు జయశ్రీ 95.86 శాతంతో 471 మార్కులు సాధించారు. గత రెండేళ్లుగా తిరుపతిలోని చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుకు అయిన ఖర్చును కూడా రోజా భరించారు. ప్రస్తుతం మంచి ర్యాంక్ రావడంతో వైద్య విద్యకు అయ్యే ఖర్చును కూడా తానే భరిస్తానని రోజా విద్యార్థిని తల్లితండ్రులకు భరోసా ఇచ్చారు. ఇప్పటికే ఒక యువతి మెడిసన్‌కు అయ్యే ఖర్చును భరిస్తుండగా, మళ్లీ జయశ్రీని కూడా మెడిసన్ చదివించేందుకు సిద్ధమవడంతో మాజీ మంత్రి రోజా ఉదారతకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడో రేపో శ్రీకాళహస్తీశ్వరుని ట్రస్టుబోర్డు!?

శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త



రంగినేని చెంచయ్యనాయుడు

శ్రీకాళహస్తీశ్వరుని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ నియామకానికి మూహూర్తం దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. మొదట రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ల నియామకం జరగనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలకు ఛైర్మెన్ల నియామకానికి పార్టీ అధినేత నిర్ణయం తీసుకున్నారు.నేడో రేపో లేక ఈ వారంలోనే ధర్మకర్తల మండలి ఛైర్మెన్లను నియమించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే అన్నవరం దేవస్థానంను జనసేనకు కేటాయించినట్లు సమాచారం. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగుదేశం పార్టీలో ఉంటూ సేవలందిస్తున్న రంగినేని చెంచయ్యనాయుడు కు పదవి దక్కవచ్చునని భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలోనే స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కలసి నడచిన వారికి పదవులు లభిస్తుందని ప్రకటించారు. సంబంధించి అధిష్టానంపై వత్తిడి పెరుగుతుంది. దాంతో మొదట ఛైర్మెన్లను ప్రకటించాలని భావిస్తున్నారు.ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డెప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్, బిజెపి నాయకులతో చర్చలు సయోధ్య పూర్తి అయినట్లు సమాచారం. పదవులు ఆశిస్తున్న ఆశావహుల్లో ఉత్కంఠత చోటు చేసుకుంది. అయితే ఛైర్మెన్ మాత్రం రంగినేని చెంచయ్యానాయుడుకే అనే సంకేతాలు వస్తున్నాయి.దాంతో ఆయన సహాచరుల్లో ఉత్సాహం చోటు చేసుకుంది. గతంలో గోపాలకృష్ణారెడ్డి హాయంలో చెంచయ్యానాయుడు శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి ఛైర్మెన్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు.పార్టీ అధికారంలో లేనపుడు శాసనసభ్యునితో నడచి పోలీసు కేసుల్లో ఇరుక్కొని అండర్ గ్రౌండ్‌కు వెళ్ళారు. పార్టీ అధికారంలో వచ్చినప్పటి నుంచి శ్రీకాళహస్తీశ్వరుని ఛైర్మెన్ పగ్గాలకు సంబంధించి ఎన్ని కష్ట కాలంలో తమతో వత్తిడులు వస్తున్నా శాసనసభ్యుడు మాత్రం రంగినేని పేరునే అధిష్ఠానానికి అయితే సభ్యులకు విన్నవించినట్లు సమాచారం. దాంతో ఈ వారంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ నియామకం తప్పక జరుగుతుందని ఊహాగానాలు వినబడుతున్నాయి.


కల్యాణ వెంకన్న సన్నిధిలో "యోగాంధ్ర"

డీపీఆర్ఓ బాలకొండయ్య అనంతపురం జిల్లాకు బదిలీ

శ్రీసిటీకి రెడ్‌క్రాస్ పురస్కారం

4 లో


## దేవస్థానం భూములకు భద్రతేదీ?!

### ఎన్ని సార్లు సర్వే చేసినా ప్రయోజన శూన్యం! సంయుక్త సర్వేకు సుముఖత చూపని రెవెన్యూ



దేవస్థానం భూములుగా చెప్పబడుతున్న భూములు వ్యవసాయం చేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తీశ్వరునికి కైలాసగిరుల్లో నాడు పరిపాలించిన రాజులు 24వేల ఎకరాల భూములను కేటాయించారు.1994లో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర పరిపాలనలో సిపిఐ సభ్యుడు భూములకు సంబంధించి ప్రశ్నలేవనెత్తగా అప్పటి రెవెన్యూ అధికారులు హడావిడిగా సర్వే జరిపి 5400 ఎకరాలుమాత్రమే ఉన్నాయంటూ శాసనసభకు నివేదిక ఇచ్చారు.ఈ మేరకు దేవస్థానంకు రికార్డు అందించినా దానిని కాపాడుకోవటంలో దేవాదాయశాఖ చొరవ కొరవడి నేడు సర్వే నెంబర్ 362లో ఎంత భూములున్నాయో అంతుపట్టని పరిస్థితి.**



దేవస్థానం అదికారులతో వివాద పడుతున్న ఆక్రమణ దారుడు

శ్రీకాళహస్తిరూరల్,జూన్ 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరుని భూములను అప్పనంగా కొందరు అక్రమించుకుం టున్నారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి నుంచి రామాపురం వరకు నిత్యం ఆక్రమణలకు గురౌతున్నాయి. ఈ నేపధ్యంలో గత వారం రోజులుగా వేడాం కాళికమ్మ గుడి సమీపంలో శ్రీకాళహస్తి మండలం అమ్మపాళెంకు చెందిన ఓ రైతు కొంత భూమిని ఆక్రమించుకొని వ్యవసాయం చేస్తున్నారు.ఈ భూములు తమవని పలుమార్లు దేవస్థానం అధికారులు కట్టడి చేయటానికి ప్రయత్నిస్తున్నా ఆతను రెవెన్యూశాఖలో పిటిషన్‌లు వేసి సాగదీస్తున్నారు.ఈ నేపధ్యంలో నాలుగు రోజుల క్రితం దేవస్థానం అధికారులకు ఆక్రమణదారునికి గొడవ చోటు చేసుకుంది. దేవస్థానం అధికారుల మెడబట్టి గెంటినట్లు చర్చించుకుంటున్నారు. ఆతని వద్ద తప్పుడు రికార్డులున్నట్లు దేవస్థానం అధికారులు చెబుతున్నారు.కానీ ఆ రికార్డులో తమకు దశాబ్దాల నుంచి అనుభవం ఉన్నట్లు చెబుతుండగా దేవస్థానం అధికారులు మాత్రం అవి బోగస్ అని కైలాసగిరి సర్వే నెంబర్ 362 మొత్తం తమకు సంబంధించినదే అని వాదిస్తున్నారు. అయితే సర్వేలు చేయటం దేవస్థానంకు చెప్పటం తప్ప వారు కాపాడుకోవటం లేదని వాపోతున్నారు. ఎన్ని సార్లు సర్వేలు చేయాలని రెవెన్యూ శాఖ నొచ్చుకుంటున్నారు. 1994లో సర్వే చేసి శాసనసభకు నివేదికలందిస్తే ఇప్పటి వరకు దేవస్థానం అధికారులు కాపాడుకోవటం లేదంటే వారి చిత్తశుద్ధి ఏమిటో అర్ధమౌతుంది. ఈ నేపధ్యంలో 2019 నుంచి దశల వారిగా రాజీవ్‌నగర్ పరిసరాల్లో ఆక్రమణలు,అలాగే రామాపురం వద్ద విచ్చలవిడిగా ఆక్రమించుకుంటుంటే అప్పటి అధికారులు మౌనం వహించటం గమనిస్తే చిత్తశుద్ధి ఏమిటో అర్ధమౌతుంది.దేవస్థానం అధికారులు ఇప్పటికైనా చొరవ చూపుతున్నారు కాబట్టి మిగిలి ఉన్న భూములకు అయినా ఫెన్సింగ్ వేసి కాపాడుకుంటే చివరకు మిగిలేది కొండలే

## నాయుడుపేటలో రేషన్‌బియ్యం పట్టివేత



నాయుడుపేట జూన్ 15 ప్రభాతవార్త;

నాయుడుపేట పట్టణంలో అక్రమంగా తరళిస్తున్న 1950కెజిల రేషన్‌బియ్యంను నాయుడుపేట సిఐ బాబి ఆదివారం పట్టుకున్నారు.పోలీసుల సమాచారం మెరకు వివరాలిలా ఉన్నాయి.నాయుడుపేట పట్టణంలోని గాందిపార్కు సమీపంలో రేషన్‌బియ్యంను అక్రమంగా తరళిస్తున్నరన్న సమాచ్చారం రావడంతో నాయుడుపేట సిఐ బాబి తనసిబ్బందితో కలిసి అక్కడకు చేరుకొని రేషన్‌బియ్యం తరళిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు.అందులో పరిశీలించగా 1950 కేజీల రేషన్‌బియ్యం ఉన్నట్లు గుర్తించారు. దోస్త్‌వాహన డ్రైవర్ గౌడమాల విజయ్‌కుమార్,యజమాని కాసి నాగరాజును అదుపులోనికి తీసుకొని కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## చవటగుంట మహాభారతంలో అలరించిన దుర్యోధన వధ

– భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేసిన భక్తులు

వెదురుకుప్పం,జూన్ 15 ప్రభాతవార్త :



మండలంలోని పచ్చికాపల్లం మహాభారతం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన దుర్యోధన వధ పలువురిని అలరించింది. మహాభారత ఇతిహాస గాథలో కురుక్షేత్ర సంగ్రామంలో శత సహోదరులను, సర్వసైన్యంను, బంధువులను, గురువులను అందరిని యుద్ధంలో పోగొట్టుకున్న దుర్యోధనుడు శమంతక మడుగులో దాక్కోవడం జరుగుతుంది. ఈ ఘటంను శ్రీవెంకటేశ్వర నాట్యకళామండలి కళాకారులు అద్భుంగా ప్రదర్శించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. పచ్చికాపల్లం పేట చెరువు నుంచి వైభవపేతంగా భీమ పాత్రిదారి దుర్యోధన పాత్రదారిని లాక్కుని రావడంలో వారు ప్రదర్శించిన వినాస్యం ఆకట్టుకుంది. మహాభారత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్యోధన బొమ్మవద్దకు భీమ పాత్రదారి, దుర్యోధన పాత్రదారిని తీసుకువచ్చి పాటలు, పద్యాలు. చేలోక్తులు, ముష్టి యుద్ధం, గధ యుద్ధంతో అద్భుత ప్రదర్శన చేసి అందరికి సులభంగా అర్థమైయే రీతిలో దుర్యోధన వధ ఘటంను రక్తికట్టించారు. సుమారు మూడు గంటల పాటు ఎండను సైతం లెక్కచేయకుండా వీక్షకులు వీక్షించారు. దుర్యోధన బొమ్మ మట్టి పిలకలు ఇంటింలో ఉంచుకోవడం వలన ధాన్యం,ధనం పెరుగుతాయని ప్రతీతి ఉండటంతో జనం పోటీపడ్డారు.సాయంత్రం భక్తులు భక్తి శ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## వేడుకగా అంకాళమ్మ జాతర

సత్యవేడు, జూన్ 14 ప్రభాతవార్త:

నాగలాపురం మండలంలోని జానికాపురం గ్రామంలో వెలసిన శ్రీ అంకాళపరమేశ్వరి అమ్మవారికి జాతర వేడుకగా జరిగింది. ఆదివారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు చేసి నిత్యకైంకర్య పూజలు చేపట్టారు. మొదటి రోజు గంగమ్మకు మహిళలు అంబళ్లు పోసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించి దర్శించుకున్నారు. అఖండ దీపారాధన చేపట్టి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ప్రతాప్‌నాయుడు, కార్తీక్‌నాయుడు, పూజారి కుమార్, గ్రామస్తులు శేఖర్, సురేష్, మునికృష్ణయ్య, షణ్ముగం, భాస్కర్, చంద్ర, భాస్కర్, బాబు, మునెయ్య, లోకేష్, సోమశేఖర్ పాల్గొన్నారు.

## నేడు పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

చిత్తూరు, జూన్ 15 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సోమవారం ఉదయం 10 గంటలకు చిత్తూరు పాత జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ మణికంఠ చందోలు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఈ కార్యక్రమంకు హాజరై పోలీసు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చును.

## ట్రాఫిక్‌వలయంలో శ్రీకాళహస్తి

– అలంకారప్రాయంగా సిగ్నల్ వ్యవస్థ

శ్రీకాళహస్తి, జూన్ 15 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణం.. దక్షిణకైలాసంగా విరాజిల్లుతున్న పట్టణం. రాష్ట్రం నుంచేకాకుండా దేశంనలుమూలలనుండి భక్తులు శివయ్యను దర్శించుకునేందుకు వస్తుంటారు. గతంలో వందల సంఖ్యలో దర్శించుకొనే భక్తులు నేడు లక్షలకు చేరింది. భక్తులకు అనుగుణంగానే వాహనాల రద్దీకూడా పెరిగింది. అయితే వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగినా కూడా శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఓ వైపు ఆటోలు మరో వైపు బస్సులు, భక్తులతో అటు ట్రాఫిక్ అంతరాయంకలుగుతుంది. ముఖ్యంగా నాలుగుమాడావీధులతో పాటు జయరామారావు వీధి, సినిమావీధుల్లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. అనుభవం లేని ఆటో డ్రైవర్లతో పరిస్థితి ఊహాతీతంగా మారింది. మరో వైపు సినిమావీధిలో ఓ మాల్ ముందు ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేయటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక సన్నిధివీధిలో గమనిస్తే ఇరుకురోడ్లపై ఆలయానికి వచ్చిన భక్తుల కార్లు,మరోవైపు ఆలయానికి వచ్చిన భక్తుల ద్విచక్రవాహనాలతో గందరగోళంగా మారుతుంది.

***సిబ్బంది కొరత శాపం:***

శ్రీకాళహస్తిలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి దశాబ్దాలుగా ఉన్నతాధికారులు,పాలకుల ప్రకటనలే తప్ప ఆచరణకు నోచుకోవటం లేదు. పుణ్యక్షేత్రంలో ట్రాఫిక్‌కు ప్రత్యేక సిబ్బంది ఎంతో అవసరం అయితే ఆ దిశగా పాలకులు స్పందించటం లేదు. గతంలో ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించుటకు షిఫ్టుకు పది మంది ఉండేవారు.కానీ నేడు ఆ పరిస్థితి లేదు. వన్‌టౌన్‌లో ఉన్న సిబ్బందితోనే ట్రాఫిక్‌ను నిర్వహించాల్సి వస్తుంది.దాంతో ఒక్కొక్క రోడు డివైయస్‌పి,మరో రోజు సిఐలు పర్యవేక్షించే దుస్థితి చోటు చేసుకుంది.గతంలో కుమారస్వామి తిప్ప,టౌన్ పోలీసుస్టేషన్ సర్కిల్ నుంచి వాహనాలను మళ్ళించటంతో బేరివారి మండపం మీదుగా దేవస్థానంకు వెళ్ళె వారు. ట్రాఫిక్‌కు సిబ్బంది లేకపోవటంతో కుమారస్వామి తిప్ప నుంచి నేరుగా పెళ్ళి మండపం మీదుగా వెళుతుండటంతో ట్రాఫిక్ కష్టాలు తప్పటం లేదు. దాంతో స్థానికులకు తిప్పలు తప్పటం లేదు. ఇప్పటికైనా జిల్లా ఎస్‌పి ట్రాఫిక్‌కు ప్రత్యేక సిబ్బంది లేదా? ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌ను మంజూరు చేసి ట్రాఫిక్ కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

– కడ పి.డి. వికాస్ మర్మత్

కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త

కుప్పం మండల కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్‌ఎస్)ను ఈనెల 16న సోమవారం అనివార్య కారణాలతో రద్దు చేసినట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ప్రజలు గమనించాలని కోరారు.

## ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశాభివృద్ధి



పాలసముద్రం, జూన్ 15 ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నదని మండల బిజెపి అధ్యక్షుడు వెంకటేశులు పేర్కొన్నారు. ప్రధాని మోడి 11 సంవత్సరాలు చేసిన దేశ అభివృద్ధిపై ఆదివారం మండల బిజెపి అధ్యక్షులు వెంకటేశులు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు వివరించారు. మండల పరిధిలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా బిజెపి నాయకులు పేర్కొన్నారు. దేశం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రధానిగా నరేంద్రమోడి మరింతకాలం కొనసాగాలని బిజెపి నాయకులు ఆకాంక్షించారు. మండల బిజెపి నాయకులు విశ్వనాథం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

– ఇన్‌ఛార్జ్ కలెక్టర్ జి.విద్యాధరి



చిత్తూరు, జూన్ 15 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ జి.విద్యాధరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను విన్నవించుకుంటే వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. అలాగే నియోజకవర్గ, మండల స్థాయిల్లో సోమవారం నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులు కచ్చితంగా హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటిని సత్వరం పరిష్కరించడానికి చర్యలఉు తీసుకోవాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ జి.విద్యాధరి తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఉదయం 9.30 గంటలకల్లా జిల్లా అధికారులు అందరు హాజరు కావాలని ఆమె స్పష్టం చేశారు.

## డాక్టర్ దొమ్మరాజు యువశ్రీకి 'కళాజ్యోతి' జాతీయ పురస్కారం

చిత్తూరు, జూన్ 15 ప్రభాతవార్త:




శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తెలుగు అధ్యయన శాఖలో సహాయ అచార్యులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ దొమ్మరాజు యువశ్రీకి విద్యారంగంలో తాను చేసిన సేవలు, కృషిని గుర్తించి కళాజ్యోతి జాతీయ పురస్కారం లభించింది. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఆదివారం కళాజ్యోతి జాతీయ పురస్కారాలు – 2025 మహోత్సవం నిర్వహించారు. భారతీయ తెలుగు రచయితల సమాఖ్య ఎంవి కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించాచు. ఈ కార్యక్రమంలో సినీ గీత రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, డాక్టర్ బి.సుబ్రమణ్యంశర్మ, మర్రిపుడి దేవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న దేవాదాయ కమీషనర్

కాణిపాకం, జూన్ 15 ప్రభాతవార్త:



రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ రామచంద్రమోహన్ ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్. అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా ఆయన పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కమీషనర్ రామచంద్రమోహన్‌ను పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ దేవస్థానం అతిథిగృహంలో కలిసి దేవస్థానం అభివృద్ధిపై చర్చించారు.ఈమేరకు దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మాస్టర్ ప్లాన్ అమలు, క్యూకాప్లెక్స్ నిర్మాణం,బస్టాండ్ అభివృద్ధి, సిక్స్‌లేన్ రోడ్డు నుండి కాణిపాకం వరకు కనెక్టివిటి రోడ్డు వంటి కీలక అంశాలపై కమీషనర్‌తో ఎమ్మెల్యే చర్చించారు. అలాగే కాణిపాకం ఆలయ అభివృద్ధి, పరిసర ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే కమీషనర్‌ను కోరారు. ఇదిలా వుండగా కమీషనర్ రామచంద్రమోహన్ నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవన్, వినాయక సదన్, గణేస్ సదన్, నిత్యాన్నదాన భవన్‌ను పరిశీలించారు. అన్నదానభవన్‌లో భక్తులకు అందిస్తున్న అహార పదార్థాలను పరిశీలించారు. భక్తులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. కమీషనర్ వెంట ఆలయ ఈఈ వెంకట నారాయణ, దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా అసిస్టెంట్ చిట్టెమ్మ, మీషనర్ ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, ప్రసాద్, ధనుంజయ, సూపరెండెంట్‌లు కోదండపాణి,వాసు,దేవాదాయ శాఖ కాంట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డి అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో ఘనంగా శ్రవణ ఉత్సవం

నారాయణవనం, జూన్ 15 ప్రభాతవార్త :



నారాయణవనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయం ఆదివారం శ్రవణ ఉత్సవంతో ఆలయం కిటకిటలాడింది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం స్వామి, అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి, అమ్మవారిని మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఎన్టీఆర్ జలాశయంలో గుర్తు తెలియని మహిళ మృతి

పూతలపట్టు, జూన్ 15, ప్రభాతవార్త



పూతలపట్టు మండలం ముత్తిరేవుల గ్రామం నందు జూన్ 15న ఉదయం సుమారు 6:30 గంటలకు ఎన్టీఆర్ జలాశయపు వెనుక ప్రాంతంలో, పాత బ్రిడ్జ్ వద్ద నీటిలో ఒక గుర్తు తెలియని మహిళా మృతదేహం స్థానికులు గుర్తించారు.సదరు సమాచారంను పూతలపట్టు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడమైనది. పోలీసు వారు మృతురాలుని నీట నుండి బయటికి తీసి పరిశీలించగా ఆమె వయస్సు సుమారు 50 సంవత్సరాలగా ఉండి, శవము బాగా ఉబ్బి పోయి, గుర్తు పట్టలేని స్తితిలో ఉండినది, సదరు శవం రెండు చేతులకు పచ్చ బొట్టు ఉండినవి, ఆమె గురించి విచారించగా ఆమె గత రెండు, మూడు నెలలుగా మానసిక రుగ్మతతో చుట్టూ ప్రక్కల తిరిగుతూ వుండి, భోజనం కొరకు హోటల్ ల వద్ద వుంటూ వుండేది అని తెలిసినది. సదరు ఘటన పై గుర్తు తెలియని మృతిగా నమోదైంది. ఆమె ఆచూకి తెలిసిన వారు పూతలపట్టు సిఐ కృష్ణమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లద్దిగంలో వివాహితపై దాడి

చౌడేపల్లి, జూన్ 15 ప్రభాతవార్త



వివాహితపై దాడి చేయగా ఆమె అస్వస్థతకు గురైన సంఘటన ఆదివారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బాధితురాలి కథనం మేరకు...మండలంలోని పంచాయతీ కేంద్రం లద్దిగంకు చెందిన బావాజాన్ భార్య రబియాబీ(45)పై అదే గ్రామానికి చెందిన సమీప బంధువు నీళ్ళు చల్లారనే విషయంలో దాడి చేసి గాయపరచాడు. గాయపడ్డ రబియాబీని కుటుంబ సభ్యులు పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఆశా కార్యకర్తల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చౌడేపల్లి, జూన్ 15 ప్రభాతవార్త

మండలంలోని 4ఆశా కార్యకర్తల పోస్టులకు ధరఖాస్తు చేసుకోవాలని మండల వైద్యాధికారి పవన్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఎ.కొత్తకోట, 29ఎ.చింతమాకులపల్లి, దిగువపల్లి, పెద్దకొండమర్రిలల్లో ఆశా కార్యకర్తల పోస్టులకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. స్థానిక కోడలు అయి వుండి టెన్త్ పాసై ఆపై చదువుకొన్న వారికీ, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల్లో పనిచేసిన వారికి ప్రాధ్యానత ఉంటుందన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులను ఈనెల 17లోపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించాలనీ, మరిన్ని వివరాలకు ఆరోగ్య కేంద్రంలోనూ, పంచాయతీల హెల్త్‌క్లినిక్‌లలో సంప్రదించాలన్నారు.

## మామిడి రైతులను ఆదుకోవాలని మంత్రికి వినతి

వి.కోట, జూన్ 15 ప్రభాతవార్త



వి.కోట మండలంలో మామిడి పంట సాగు చేస్తున్న రైతులను ఆదుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందించినట్లు మండల టిడిపి అధ్యక్షుడు ఎంఎం రంగనాథ్ తెలిపారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రిని కలసి రైతుల సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. రైతులకు అవసరమైన మేర వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేయాలని, అలాగే మామిడి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. రైతు విభాగం అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, మురుగేష్, చందు, జనార్ధన్‌రెడ్డి, కోదండ పాల్గొన్నారు.

## విధినిర్వహణలో హెచ్‌ఎం శ్రీదేవి సేవలు అమోఘం

కుప్పంరూరల్, జూన్ 15 ప్రభాతవార్త



విధి నిర్వహణలో విశ్రాంత ప్రధానోపాధ్యా యురాలు కెవి శ్రీదేవి సేవలు ప్రశంసనీయమని కడ సలహా మండలి సభ్యులు డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో పదవీ విరమణ పొందిన హెచ్‌ఎం శ్రీదేవిని దేశం నేతలు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఎంతోమంది విద్యార్థులకు చక్కటి జీవితం అందేలా ఆమె చూపిన చొరవ అభినందనీయమన్నారు. ముమ్ముందు ఆమె శేష జీవిత ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుప్పం రెస్కో విశ్రాంత ఎఒ యదుకుమార్, నేతలు డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, కన్నన్, పిజి సెల్వం, వెంకటరమణబాబు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

శ్రీరంగరాజపురం, జూన్ 15 ప్రభాతవార్త:



మండల పరిధిలో తయ్యూరు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో చిన్న తయ్యూరు గ్రామంకు చెందిన చంద్రమ్మ(60) మృతి చెందగా దిగువ శెట్టినత్తం గ్రామంకు చెందిన వినోద్(25) తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్ఐ సుమన్ వెల్లడించిన వివరాల మేరకు తయ్యూరు పంచాయతీ చిన్న తయ్యూరు గ్రామంకు చెందిన పెరుమాళ్ భార్య చంద్రమ్మ ఓ శుభకార్యంకు చిత్తూరు–పుత్తూరు రహదారిలో చిన్నతయ్యూరు వద్ద నడచి వెళ్తుండగా శెట్టినత్తం గ్రామానికి చెందిన బాబు కుమారుడు వినోద్ ద్విచక్ర వాహనంపై వస్తూ ప్రమాదవశాత్తు చంద్రమ్మను ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చంద్రమ్మ, వినోద్‌లను స్థానికులు 108కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చిత్తూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చంద్రమ్మ మృతి చెందగా, వినోద్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్టులకు అండగా యూనియన్ ముందడుగు

– ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిల్లీబాబు రెడ్డి



సత్యవేడు, జూన్ 14 ప్రభాతవార్త:

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే అజెండాగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ పనిచేస్తూ జర్నలిస్టులకు అండగా యూనియన్ ముందడుగు వేస్తున్నదని ఏపీఎంఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డిల్లీబాబురెడ్డి అన్నారు. సత్యవేడు వేదికగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నూతన కమిటీ మొదటి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిల్లీబాబురెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది జర్నలిస్టుల అక్రిడేషన్ల ప్రక్రియ చాలా సులభతరంగా ఉండబోతుందని, పని చేస్తున్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు ఇవ్వాలని ఏపీ ఎంఎఫ్ తరపున ఇప్పటికే రాష్ట్ర సమాచార శాఖకు విన్నవించడం జరిగిందన్నారు. అలాగే ప్రైవేటు స్కూల్స్‌లో జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీకి ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆర్డర్ పొందేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంఎఫ్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కల్లుపల్లి సురేంద్రరెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివమూర్తి, తిరుపాల్, కోశాధికారి సోమసుందర్, జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి, జయశంకర్, పరంధామరెడ్డిలతో పాటు సంయుక్త కార్యదర్శులు మునిచంద్రారెడ్డి, సురేష్, కార్యవర్గ సభ్యులు జయచంద్ర, చంద్రకళారెడ్డి, హిమజ శ్రీ, రోషన్ సాయికుమార్, బాలసుబ్రహ్మణ్యం, రామాంజనేయులు, శేఖర్, రజనీకాంత్, బాల మురళిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నానిపై బురద జల్లడం మానుకోండి



తిరుపతి హెల్త్, జూన్ 15 ప్రభాతవార్త ః

చంద్రగిరి నియోజక వర్గంలో ఏ సంఘటన జరిగిన ఎమ్మెల్యే పులివర్తి నానిపై బురద జల్లడం వైసీపీ నేతలు మానుకోవాలని, వాస్తవాలను గ్రహించి మాట్లాడాలని టీడీపీ తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి వైసీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హితవు పలికారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. శ్రీవారి లడ్డూను పుల్లారెడ్డి లడ్డూలా పంచిన ఘనత చెవిరెడ్డికే దక్కిందన్నారు. శ్రీవారి భక్తులకు నాని చేసిన కృషిని అభినందనీయాల్సింది పోయి నియోజక వర్గంలో ఏమూలనా ఏం జరిగినా దానికి ఎమ్మెల్యే నానినే బాధ్యుడు అని అనడం సరికాదన్నారు. భూములు ఆక్రమించి అమ్మివేసే చరిత్ర చెవిరెడ్డి కుటుంబానికే ఉందన్నారు. చంద్రగిరి నియోజక వర్గంలో జరిగిన ఆలయాల ఘటనల్లో వైసీపీ హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నేతలు కత్తి సుధాకర్, శ్రీనివాసులు, మధుశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి రోజా పరామర్శ

విజయపురం, జూన్ 14 ప్రభాతవార్త:



మండలంలోని పలువురి బాధిత కుటుంబాలను ఆదివారం మాజీ మంత్రి రోజా పరామర్శించారు. ఇందులో భాగంగా పూసల నగరంలోని వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి శేఖర్‌రాజు అత్త రామలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే జంబాడ ఏఏ డబ్ల్యులో వైసీపీ కార్యకర్త పెంచలయ్య మృతి చెందడంతో ఆదివారం వారి చిత్రపటానికి రోజా పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి తమప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరితో పాటు వైసీపీ రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి గోవర్ధన్‌నాయుడు,వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి శేఖర్‌రాజు, మండల కన్వీనర్ శివరాజు, ఉపాధ్యక్షుడు సతీష్ యాదవ్, నాయకులు వెంచువరప్రసాద్, సుబ్రహ్మణ్యం మండడి, సుబ్రహ్మణ్యంరెడ్డి, రవివర్మ, సుబ్బుయాదవ్, శ్రీరాములు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

## సిపిఐ మహాసభల పిలుపు






శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త

'కార్మిక వర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కదం తొక్కాలని,జూలై 9న జరిగే సర్వత్రిక సమ్మెలో తమ సత్తా చాటాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి హరినాథ్‌రెడ్డి పిలుపు నిచ్చారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన మహాసభల ప్రారంభంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి మురళి అధ్యక్షతన జరిగిన మహాసభల సమావేశంలో హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ నేడు కార్మిక వర్గం ఎన్నో సమస్యలతో సతమతమౌతుందన్నారు. కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుపరచి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావటం జరిగిందన్నారు. ఈ కోడ్‌లు అమలుతో కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకునే ప్రాథమిక హక్కును కోల్పోతున్నారని ధ్వజమెత్తారు. ఎని మిది గంటల పని విధానం రద్దు చేసిందన్నారు.దాన్ని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పది గంటల పనివిధానానికి శ్రీకారం చుట్టనున్నట్లు హరినాథ్‌రెడ్డి శివమెత్తారు. మార్కె ట్‌లో ధరలు పెరుగుతున్నాయని కానీ అందుకు తగ్గట్లుగా కార్మికుల జీతాలు పెరగటం లేదన్నారు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక చిరుద్యోగులపై వేధింపులు, సాధిం పులుజీవనోపాధికికొల్పోవటానికిసిద్ధ పడుతున్నారని ధ్వజ మెత్తారు.

**శ్రీకాళహస్తి ఎంఇఒ అరాచకాలు:**

శ్రీకాళహస్తి విద్యాశాఖలో ఎంఇఒ బాలాయ్య అరాచకాలు పెచ్చు పెరిగిపోయాయన్నారు. ఉపాధ్యాయులపై రాజకీయ కక్షలకు బాల య్య ఆజ్యం పోస్తున్నారని ఆరోపించారు. ఇక ఆయన అవినీతి అరా చకాలకు హద్దుల్లేకుండా ఉన్నాయన్నారు.ఆయన్ను విధుల నుంచి తప్పించి సమగ్ర విచారణ జరపాలని కోరారు. సొంత బంధువు కోసంవిద్యాశాఖనువ్యాపారరంగంగామార్చుకున్నారన్నారు. డొక్కాసీత మ్మ మధ్యాహ్నం భోజన కార్మికులపై వేదిం పులతో ఇబ్బందులు కల్గిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేసారు. పాఠశాలల ప్రధానో పాధ్యా యులపై వత్తిడి తెచ్చి మా బావమరిది భోజనేం వస్తుందని దానినే విద్యార్థులకు వడ్డించాలని సూచిస్తున్నారని ధ్వజమెత్తారు.గతంలో ఈ అంశంపై అధికారులు విచారణకు భరోసా ఇచ్చారని కానీ ఏ వత్తిడి వల్లనో అమలు చేయలేకపోయారని హరినాథ్‌రెడ్డి తీవ్ర ఆరోఫలు చేసారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు కార్మిక లోకం కదలాలని పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెదలు వంచేటట్లు తమ సమ్మె సైరన్ మోగాలని పిలుపు నిచ్చారు.ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, ఎఐటియూసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచులయ్య, జనమాల గురవయ్య, కత్తిరవి, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మురళి, వైయస్ మణి, జిల్లా ఆఫీస్ కార్యవర్గ సభ్యులు చాముండేశ్వరి, సిహెచ్ శివకుమార్,,నియోజకవర్గ నాయ కులు కార్తీక్ గోపి, శివ, ఇతర నాయకులు చారులత, నాగరాజు, ప్రవీణ్,శశిరేఖ, హరి, గోపి, శివ,నాగభూషణం,గోవర్ధన్, రాజరస్,ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## నేటి నుంచి డిగ్రీ కాలేజీలు ప్రారంభం

పుత్తూరు, జూన్ 15 ప్రభాతవార్త :

ఈ నెల 16వ తేదీ నుంచి శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీలో డబుల్ మేజర్ విద్యా విధానాన్ని ప్రవేశపెడుతోందన్నారు. ఈ మేరకు బికామ్, బిఏ, బిఎస్సీ తదితర కోర్సుల్లో రెండు ప్రధానమైన సబ్జెక్ట్‌లతో కూడిన డబుల్ మేజర్ విద్యా విధానం అమల్లోకి రానున్నదని తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థినీ, విద్యార్థులు డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ప్రవేశాలు మొదలవుతాయని తెలిపారు.



## మంత్రి అచ్చెన్నాయుడుకు టిడిపి యువత సన్మానం

తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీవారి దర్శనానంతరం మంత్రి అచ్చన్నాయుడును తిరుమల టిడిపి నాయకులు కలిశారు. ఆలయం వెలుపల మంత్రిని శ్రీవారిచిత్రపటంతో వెంకీ,రాజు తదితరులు సన్మానించారు

## 104 ఉద్యోగుల నూతన కార్యవర్గం

తిరుపతి(రవాణ),జూన్ 15ప్రభాతవార్త




వేమన విజ్ఞానకేంద్రంలో ఆదివారం అమరనాథ్ అధ్యక్షతన 104 ఉద్యోగుల సమావేశం జరిగింది. తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైంది. 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కార దిశగా ప్రభు త్వం చూడాలన్నారు. ఏపిస్టేట్‌గవర్నమెంట్ కాం ట్రాక్ట్,ఔట్‌సోర్సి ంగ్‌ఎంప్లాయీస్‌వర్కర్స్ యూని యన్ జల్లా జెఏసి చైర్మన్ గండికోట నాగవెంకటేశ్ పాల్గొన్నారు. కొత్త నియామకాలు చేపట్టాలని, ఉద్యోగులకు ప్రతినెలాజీతాలు చెల్లించాలన్నారు.

## నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో అన్నదానం

తిరుపతి విద్య జూన్ 15 ప్రభాత వార్త




రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ జన్మదినాన్ని పురస్కరిం చుకుని,తమ సంస్థ వ్యవస్థాపకులు కూడా అయిన నారాయణ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజాసేవకు,రాష్ట్రాభివృద్ధి కై పాటుపడాలని,డీజీఎం కొండలరావు ఆధ్వర్యంలో రేణిగుంట అభయక్షేత్రంలో మానసిక వికలాంగులకు,తిరుపతి రుయా ఆసుపత్రి నందు రోగులు వారి బంధువులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎం ఆర్ పల్లి నారాయణ ఒలింపియాడ్ స్కూల్ నందు స్విమ్స్ బృందం చే రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కొండలరావు అన్ని దానాలలో కన్నా రక్తదానం గొప్పదని, తమ సంస్థ ఉద్యోగులందరూ,వ్యవస్థాపక చైర్మన్ నారాయణ జన్మదినాన్ని ఏదో సాధారణంగా కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడే విధంగా జరుపుకోవాలని,రక్తదానం అంటే ప్రాణదానమే కనుక,ఆరోగ్యంగా వున్న అందరూ రక్తదానం చేసి అవసరంలో వున్నవారికి ప్రాణదానం చెయ్యాలని పిలుపునివ్వటమే కాక స్వయంగా తను కూడా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు.దాదాపు 100 మందికి పైగా నారాయణ ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేసారునారాయణ కాలేజీ కోర్ డీన్ శ్రీనివాసులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భాషా పండితుల బదిలీల్లో తీవ్ర అన్యాయం

తిరుపతి విద్య, జూన్ 15 ప్రభాత వార్త

మిగిలిపోయిన భాషా పండితులకు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా చేపట్టిన బదిలీలలో తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ (ఎస్ ఎల్ టి ఏ ) ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దొడ్డ ఉమామహేశ్వర్ సి బ్బాల కిరణ్ కుమార్ లు ఆదివారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. బదిలీలలో వారి సీనియారిటీ జాబితాకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో వెబ్ ఆప్షన్ పెట్టుకున్నప్పటికీ వారు కోరుకున్న పాఠశాల కాకుండా దూరంగా ఉన్న పాఠశాల రావడం,వీరి కంటే సీనియారిటీ జాబితాలో చివరిలో ఉన్న వారికి సమీపంలో రావడం జరిగిందని మిగిలిపోయిన భాషా పండితులు మానసిక ఆవేదనకు గురి అవుతున్నారని ఆరోపించారు.కావున మిగిలిపోయిన పండితులకు న్యాయం జరగాలంటే సత్వరమే వెబ్ కౌన్సిలింగ్ ద్వారా జరిగిన బదిలీలను రద్దుచేసి మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించి న్యాయం చేయాలన్నారు.ప్రతి రెండు సంవత్సరాలకు బదిలీలలో స్థానభ్రంశానికి గురవుతున్న వీరికి శాశ్వతంగా న్యాయం జరగాలంటే సత్వరమే పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో డి ఈ ఓ పూల్ భాషా పండితులు కనక సభాపతి ,కమలాక్షి శరవణ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు..

తిరుపతి విద్య, జూన్ 15 ప్రభాత వార్త



ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ జన్మదిన వేడుకలను నగరంలోని ప్రముఖ హోటల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన అభిమాన నటుడు సుమన్ మాట్లాడుతూ నారాయణ గౌడ్ లాంటి అభిమానులు దొరకడం ఎంతో అదృష్టమని ఏ పని చెప్పిన చిరునవ్వుతో ఆస్వాదిస్తాడని అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండటం ఆయన మంచితనానికి నిదర్శనం అని భవిష్యత్తులో నారాయణ గౌడ్ మంచి నాయకత్వ లక్షణాలు పునికిపుచ్చుకుంటాడని నేను నిత్యం సినీ రంగంలో బిజీగా ఉన్నప్పటికీ ఆయన ఆహ్వానం మేరకు ఈరోజు శ్రీవారిని దర్శించుకుని నా చేతుల మీదుగా కేక్ కట్ చేయడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. అంబేద్కర్ న్యాయ కళాశాల అధినేత డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ నారాయణ గౌడ్ ఎంతోమంది అభిమానులను కలిగి ఉండటం ఆయన మంచితనానికి నిదర్శనమని కొనియాడారు.ఈ వేడుకలలో డాక్టర్ వెంకట్ నారాయణ, డాక్టర్ కిషోర్ కుమార్ యాదవ్ డాక్టర్ నరేందర్ రెడ్డి,ప్రియవర్ధన బాబు, సురేందర్ నాయుడు, కృష్ణమ నాయుడు, మాధవ,మస్తాన్ ,చిరంజీవి,నాగ వర్ధన్,మునికృష్ణ,గౌడ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు పురుషోత్తం గౌడ్,బుజ్జమ్మ ,కామేశ్వరమ్మ ,ప్రభాకర్ ,ప్రసాద్, స్వప్న,డాక్టర్ ముని రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి శివయాదవ్ విరాళం

-ఎమ్మెల్యే గెలుపు మొక్కు తీర్చుకున్న టిడిపి నేత శివ





తిరుపతిరూరల్, జూన్ 15 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ చిగురువాడ పంచాయతీ దిగువపల్లిలో జరిగిన ముత్యాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని గెలుపుకోసం మొక్కుకున్న టిడిపి నేత వార్తాల శివ యాదవ్ ముత్యాలమ్మ మొక్కును తీర్చుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ అభివృద్ధికి రూ.15వేల రుపాయాల విరాళం అందజేసారు. ఆలయ కమిటీ సభ్యులు శివ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వార్తాల శ్రీనివాసులు, నాగరాజయాదవ్, క్రిష్ణయ్య, వెంకటరమణ యాదవ్, మురళి యాదవ్, భాస్కర్ యాదవ్, నరేంద్రయాదవ్,బాబి, రఫీ, రుద్రయ్య, మునస్వామి యాదవ్, చెంచురామయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో సంకట హర చతుర్థి హోమాలు

శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాం చిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ఆదివారం సంకటహర చతుర్థి పూజలు,హోమాలు నిర్వహిం చారు.ఆలయంలోని పలు ప్రాంతా లు శాంతికి చిహ్నంగా ఉంది.ము ఖ్యంగా మహిమాన్వితమైన అం జంజి వినాయక ఆలయం వద్ద సంకటహర చతుర్థి పూజలు నిర్వహిస్తున్నారు. వరాలివ్వటానికి మూలమైన కన్యామూల గణపతి ఆలయం వద్ద ఆదివారం హోమాలు ఏర్పాటు చేసారు. ఆలయానికి చెందిన ఎస్ఎంకె శ్రీనివాసు గురుకుల్ సారధ్యంలో పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి హోమాలు ఏర్పాటు చేసారు. శ్రీనివాసు గురుకుల్ శాస్త్రోక్తంగా హోమాలు పూర్ణాహుతి గావించారు. గతంలో సంక టహర చతుర్థి పూజలను ఆలయం తరపునే నిర్వహించే వారు.అయితే దీనిని ఒకూడా సేవగా మార్చారు. భక్తులకు అవకాశం కల్పించారు. ప్రతి నెల భక్తులు ఈ పూజలు,హోమాలు జరుపుకుంటున్నారు. కన్యామూల గణపతి ఆలయం వద్ద కలశ స్థాపనగావించారు. హోమాలు వెలిగించారు. ఆలయం తరఫున డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ సంకల్పంతో పూజలు నిర్వహించారు.పూర్ణాహుతితో పూజలు ముగిసాయి.

## ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ఎస్పీ బాలుకి జయంతి వేడుకలు




తిరుపతి విద్య జూన్ 15 ప్రభాతవార్త

ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక మహతి ఆడిటోరియంలో ఆదివారం ఎస్పీ బాలుకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన అంకితం నీకే అంకితం కార్యక్రమంలో రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీనటి జబర్దస్త్ మరియు శ్రీదేవి డ్రామా కంపెనీ యాంకర్ జడ్జి ఇంద్రజ విచ్చేశారు.సినీ నిర్మాత ఎలమంచిలి ప్రవీణ్,యోగ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యోగేష్ తిరుపతి ఫిలిం సొసైటీ అధ్యక్షులు వైఎస్ బాబు, చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, జ్యోతి ప్రజ్వలన కావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొనడం తన భాగ్యమని, తిరుపతి ఫిలిం సొసైటీ వారు ఇటువంటి గొప్ప గాయకుల్ని గుర్తుపెట్టుకుని వారి పేరు మీద ఇటువంటి కార్యక్రమాలు ఇంకా నిర్వహించడం గర్వకారణమని అన్నారు.ప్రగతి నిర్మాత ఎలమంచిలి ప్రవీణ్ సంగీతం అనేది పామర్లను కూడా కదిపి వేసేది అలాగే సంగీతంతో ఎన్నో జబ్బులను కూడా నయం చేస్తుందని ప్రవీణ్ అన్నారు.అధ్యక్షులు వైఎస్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఇంద్రజను ఆహ్వానించడం, ఆమె మా కోరికను మన్నించి ఇక్కడికి విచ్చేయడం చాలా సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో జనమిత్ర దిలీప్ కుమార్ రెడ్డి ఇన్చార్జి సెక్రటరీ శాంతావాణి వైస్ ప్రెసిడెంట్ బుచ్చిబాబు, కోశాధికారి ప్రసాద్ రావు, మధుసూదన్ రెడ్డి గుల్జర్ ఘోష్ట్ తదితరులు పాల్గొన్నారు. .

## దక్షిణ కాళీ వారాహి శక్తి పీఠం అమ్మవారికి పంచమి ప్రత్యేక పూజలు



పుత్తూరు రూరల్, జూన్ 14 ప్రభాతవార్త:

పుత్తూరు సమీపంలో ఉన్న పరమేశ్వర మంగళం నగరి మధ్యలో శ్రీ దక్షిణ కాళీ వారాహి శక్తిపీఠంలో ఆదివారం చైర్మన్ మోహనమ్మ వారి ఆధ్వర్యంలో పంచమి ప్రత్యేక పూజలను హోమాలతో నిర్వహించి విశేషాలంకారంతో వారాహి, కాళికాదేవి విశేషాలంకారంతో నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్మన్ మోహనమ్మ జన్మదిన సందర్భంగా స్కౌట్స్ అండ్‌గైడ్స్ విద్యార్థులు ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. టెంపుల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.వెంకటేశ్వరులు, టెంపుల్ కార్యదర్శి హరి, పుత్తూరు స్కౌట్స్ అండ్ గైడ్స్ శైలజ, యువశ్రీ, జై కుమార్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 250 వైద్య శిబిరానికి విశేష స్పందన

సత్యవేడు, జూన్ 14 ప్రభాతవార్త:



సత్యవేడు నియోజక వర్గంలో నాగలాపురం మండలంలోని జానికాపురం గ్రామంలో శ్రీ అంకాళపరమేశ్వరి దేవాలయ ఆవరణలో ముత్యాల చిన్నికృష్ణుడు మెమోరియల్ ట్రస్టు నేతృత్వంలో తిరుపతి డా. అగర్వాల్ ఐ ఆస్పత్రి చెన్నై దంత వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని నాగలాపురం డాక్టర్ రామచంద్రన్ ఆదివారం ప్రారంభించారు. కంటి శుక్లాలు, డయాబెటిక్ రెటీనా, కంటి అద్దాల పరీక్షలు పలువురికి నిర్వహించారు. అలాగే పల్లకు మౌత్‌వాష్, స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ఉచిత కంటి, దంతా శిబిరంలో సుమారు 500 మంది పాల్గొన్నారు. ఇందులో 30 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని డాక్టర్ సుమంత్ రెడ్డి సూచించారు. సుమారు 250 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుపతి అగర్వాల్ ఐ ఆస్పత్రి డాక్టర్ ఆరిఫ్, దంత వైద్యులు భానుప్రియ, డాక్టర్ రేణుక, అగర్వాల్ మేనేజర్ దురైవేలు, శ్రావణ్, గౌతమ్, ఆలయ నిర్వాహకులు ప్రతాప్‌నాయుడు, కార్తీక్ నాయుడు, గ్రామస్తులు శేఖర్, మునికృష్ణయ్య, సురేష్, చంద్ర, కిషోర్,సోమశేఖర్, బాబు, మునెయ్య, లోకేష్ పాల్గొన్నారు.

## పోలీసులు వాహనదారుల రికార్డుల పరిశీలన



సత్యవేడు, జూన్ 14 ప్రభాతవార్త:

సత్యవేడు ఉలవచేను కాలనీలో స్థానిక పోలీసు బృందం కార్డెన్ సెర్చ్ నిర్వహించింది. స్థానిక సీఐ మురళీనాయుడు సూచన మేరకు ఆదివారం ఉదయం ఎస్ఐ రామస్వామి ఆధ్వర్యంలో పలువురు పోలీసులు ఉలవచేను ప్రాంతాన్ని చుట్టుముట్టి సోదాలు నిర్వహించారు. ప్రధానంగా ద్విచక్రవాహనాలకు సంబంధించిన రికార్డులను ఎస్ఐ రామస్వామి పరిశీలించడంతో పాటు వారి నివాసం సంబంధించిన ఆధార్‌కార్డును కూడా పరిశీలించారు. కొన్ని ద్విచక్రవాహనాలకు సరైన రికార్డులు లేకపోవడంతో జరిమానా విధించారు. ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు సంబంధించి వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన రికార్డులను తప్పని సరిగా అందుబాటులో ఉంచుకోవాలని వాహన దారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్‌నాయుడు, హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్, భాస్కర్, శ్రీధర్, కానిస్టేబుల్ చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కిట్లు పంపిణి



తొట్టంబేడు,జూన్ 15 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం జనసేన కిట్లను పార్టీ నాయకులు పంపిణి చేసారు.ఎక్కడో ఓ చోట సమావేశం ఏర్పాటు చేసిన కిట్లను అందించే సంప్రదాయాలకు కాకుండా నాయకులు గ్రామ గ్రామానికి వెళ్ళి అందించటం గమనించదగ్గ విషయం. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసుకోవటానికి పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఇలా గ్రామాలకు వెళ్ళి కిట్లు అందించటమే కాకుండా పార్టీ సభ్యత్వం నమోదు చేసారు.పార్టీ కార్యకర్తల పట్ల ఇస్తున్న భరోసా గురించి వివరిస్తున్నారు. ఈకార్యక్రమాల్లో నాయకులు మండల ఇన్‌చార్జి పేట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ప్రదీప్‌కుమార్, మహేష్,మణి, చిరంజీవి,గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సుల తనిఖీ

శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త




పాఠశాలలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు భుజాన సంచులు తగిలించుకొని బస్సుల్లో కార్పొరేట్ పాఠశాలలకు వెళుతున్నారు. ఆదివారం టూటౌన్ పోలీసు స్టేషన్ సిఐ నాగార్జున్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసారు. శ్రీకాళహస్తిలో ప్రైవేటు పాఠశాలలు 23 ఉండగా, సుమారు పది పాఠశాలలకు బస్సులు ఉన్నాయి.అయితే ఈ బస్సులను నడుతున్న డ్రైవర్ల పరిస్థితి ఏమిటి, వారికి లైసెన్సులున్నాయా? వాహనాలకు తగిన రికార్డులున్నాయా? లేదా? అని తనిఖీలు చేసారు. డ్రైవర్లకు తప్పని సరిగా లైసెన్సులున్నాయా? బస్సులను నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే చిన్నారులను తీసుకెళ్ళె బస్సులను నడిపే డ్రైవర్లు జాగ్రత్తగా తీసుకోవాలని నాగార్జున్ రెడ్డి తెలిపారు.

## దేశం నాయకుని సన్మానించిన జనసేన నాయకులు

శ్రీకాళహస్తిరూరల్,జూన్ 15 ప్రభాతవార్త



ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పేరం నాగరాజునాయుడు ఆయన తండ్రి పేరం చిరంజీవుల నాయుదులను ఆదివారం న న్మా నించా రు. మం డ లాన్ని యువకులకు పట్టం కట్టుటకు పార్టీ అధిష్టానం నిర్ణయించారు. ఆదివారం ఆయన్ను ఘన సన్మానం ఏర్పాటు చేసారు. ఏర్పేడు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి కిరణ్‌కుమార్ మండల తెలుగుదేశం నాయకులు సన్మాన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయనకు దుశ్శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో పాడి వంశీకృష్ణ,కావలి మునికుమార్ పవన్ కుమార్ శివశంకర్ సురేంద్ర,మోహన్, నవీన్, సుధాకర్, విజయ,డిస్ని,నాని తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యాధికారిగా డాక్టర్ శిల్పారెడ్డి

శ్రీకాళహస్తిరూరల్,జూన్ 15 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం ఎండి పుత్తూరు పశువైద్యాధికారిగా డాక్టర్ శిల్పారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసారు. సాధారణ బదిలీల్లో భాగంగా మండల కేంద్రమైన ఏర్పేడు పశు సంవర్ధక శాకు అధికారినిగా పని చేసిన శిల్పారెడ్డిని ఎండి పుత్తూరు పశువైద్యశాఖకు బదిలి చేసారు. నియమించారు. ఏర్పేడు పశువైద్యశాఖాధికారిగా పని చేసిన శిల్పారెడ్డి రైతులకు అందుబాటులో ఉంటూ మూగజీవాలకు సేవలందించారు. ఆమె సేవలను గుర్తించిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సాధారణ బదిలీల్లో ఎండిపుత్తూరుకు బదిలి చేసారు.

## శ్రీకాళహస్తిలో ఎఐటియుసి ప్రదర్శన

శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త




శ్రీకాళహస్తిలో రెండు రోజుల పాటు ఏఐటియుసి నియోజకవర్గ మహాసభలను నిర్వహిస్తున్నారు. ఆదివారం వేలాది కార్మికులు హాజరు కాగా ఆర్‌టిసి బస్టాండు సమీపంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబ ద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు.అ క్కడ నుంచి ర్యాలిగా డాక్టర్ అంబేద్కర్ భవన్ వద్దకు ఊరేగింపుగా బయలు దేరారు. సింబాలిక్‌గా మూడు జెండాలు ఆవిష్కరించారు.కార్మిక ఐక్యత కొనసాగాలని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఎనిమిది గంటల పని దినాలను కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నివాదాలతో దద్దరిల్లింది. రాష్ట్ర కార్యదర్శి హరినాథ్‌రెడ్డి, జిల్లా,నియోజకవర్గ నాయకుల పర్యవేక్షణలో ప్రదర్శన సాగింది.

## తొట్టంబేడు ఎస్ఐగా రామాంజనేయులు

తొట్టంబేడు,జూన్ 15 ప్రభాతవార్త



తొట్టంబేడు మండల ఎస్ఐగా రామాజంజేయులను జిల్లా ఎస్పి నియమించినట్లు సమాచారం.ఈ మేరకు ఆదివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో రామాంజనేయులు తిరుపతి తూర్పు పోలీసుస్టేషన్‌లో పని చేసిన ఆయనను సాధారణ బదిలీల్లో తొట్టంబేడుకు బదిలి చేసారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పని చేసిన ఈశ్వరయ్యను ఎస్పి కార్యాలయంలో రిపోర్టు చేయమని ఆదేశించారు. దాంతో తొట్టంబేడుకు కొత్త ఎస్ఐ నియామకం జరిగింది. ఆయనకు సిబ్బంది సత్కరించారు.

## కొత్త వీరాపురంలో అగ్నిగుండం

శ్రీకాళహస్తిరూరల్, జూన్ 15 ప్రభాతవార్త



ఏర్పేడు మండలంలోని గ్రామాల్లో కొలుపులు,జాతర్లు సంబరాలు మిన్నుముట్టుతున్నాయి. ఆదివా రం మండలంలోని కొత్తవీరా పురం గ్రామంలో పాండురంగ స్వామి తిరునాళ్ళలో భాగంగా అగ్నిగుండం కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. రుక్మిణి సమేత పాండురంగస్వామి ఆలయంలో తిరునాళ్ళను కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి గ్రామంలో సంబరాలు చోటు చేసుకున్నాయి. భక్తులు భక్తి శ్రద్దలతో అగ్నిగుండంలో ప్రవేశించారు. ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ హాజరయ్యారు.ఆమెకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు సారధ్యంలో పార్టీ నాయకులు పేరం నాగరాజునాయుడు,మనోహర్‌నాయుడు,కృష్ణవేణి,గణేష్,రోశయ్య,మునిరాజా, సుందరబాబు,మురళి,హరిరెడ్డి రఘురెడ్డి,మునెయ్య, రాజగోపాల్,సత్యంలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అగ్నిగుండం కార్యక్రమాల్లో బృందమ్మ పాల్గొని పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరచారు. అదేవిధంగా చెన్నంపల్లి దళితవాడలో మాతమ్మ కొలుపుకు బృందమ్మ అతిధిగా హాజరయ్యారు. మాతమ్మ ఆలయంలో పూజలు జరిపారు.

## నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన...

# ఏఐసిటిఈ ట్రైనింగ్, లెర్నింగ్ కార్యక్రమం



గూడూరు, జూన్ 15 ప్రభాతవార్త: పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏఐసిటిఈ ట్రైనింగ్, లెర్నింగ్ కార్యక్రమాన్ని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ ,డీన్ విశ్వక్సేన రెడ్డి ప్రిన్సిపాల్ రవి ప్రసాద్ వాసుదేవ రెడ్డి ప్రారంభించారు. గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈసిఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు రీసెంట్ అడ్వాన్స్మెంట్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై ఫ్యాకల్టీ కార్యక్రమం ప్రారంభమైంది పలు జిల్లాలకు చెందిన ఇంజనీరింగ్ కళాశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ నూతనంగా వస్తున్న మార్పులపై అధ్యాపకులు కూడా ఎప్పటికప్పుడు వారి ఆలోచనలను పెంపొందించుకొని ఒకరికొకరు షేర్ చేసుకునేందుకు ఈటువంటి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ రవిప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని 400 కాలేజీలకు మన రాష్ట్రంలో ఎస్వీ రీజియన్ పరిధిలో 23 కాలేజీలకు అనుమతి ఇచ్చిందని దానిలో నారాయణ కాలేజీ ఉండడం గర్వకారణంగా ఉందని తెలిపారు. మారుతున్న కలానగుణంగా కొత్త కొత్త ఆలోచనలు పెంపొందించుకునేందుకు ఈ ఆరు రోజుల ప్రోగ్రాం ఎంతో ఉపయోగపడు తుందని ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలు ఇంకా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నీరజ, శక్తి మురుగన్, పలు కాలేజీలకు చెందిన హెచ్ఓడిలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వెంకటగిరి, జూన్ 15 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాది నర్రా రాజేష్ చెప్పారు. ఆదివారం వెంకటగిరి లోని విశ్రాంతి ఉపాధ్యాయుల కార్యాలయంలో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. చట్టాలపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు చంగల్ రాయలు, సాయిబాబా, న్యాయవాదులు గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## సముద్ర అలలలో పర్యాటకులు సందడి

వాకాడు, జూన్ 15 ప్రభాతవార్త: బంగాళాఖాత సముద్ర అలలల్లో ఆదివారం సందడే సందడిగా పర్యాటకులు సందడి చేశారు. ఎంతో సంతోష కరమైన ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనడంతో సముద్రం వచ్చే, వెళ్లే అలలతో పర్యాట కులు ఎంజాయ్ చేస్తూ ఉన్నారు. వివరాల్లోకి వెళితే వాకాడు మండలం తూపిలి పాలెం బంగాళా ఖాతం సముద్ర తీరాన సుమారు వందలమంది తిరుపతి జిల్లా నెల్లూరు జిల్లా పలు గ్రామాలు నుండి పర్యాటకులు వచ్చి సందడి చేశారు, సముద్రంలోతులోకి వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది, పర్యాటికులు సముద్రంలో సందడి చేస్తూ ఆస్వాదించారు.



## గాండ్ల కులస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే



వెంకటగిరి, జూన్ 15 ప్రభాతవార్త: గాండ్ల కులస్తులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరిలో పెంచల వీరయ్య కళ్యాణ మండపంలో ప్రతిభ కనబరిచిన గాండ్ల కులస్తుల విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు అమ్మకు వందనం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం 13000 రూపాయలు నగదు ఇస్తున్నట్లు చెప్పారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గాండ్ల కులస్తులు కూడా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఎమ్మెల్యే రామకృష్ణను ఈ సందర్భంగా సత్కరించి, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు, విశ్రాంత ప్రిన్సిపాల్ బి.కె ప్రసాద్, శ్రీనివాసులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహాలపై పోలీసుల దాడులు!

నాయుడుపేట, జూన్ 15 ప్రభాతవార ్త: పట్టణంలోని వ్యభిచార స్థావరాలపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. నాయుడుపేటలో కొంతమంది గతకొంత కాలం నుండి ఇళ్ళను అద్దెకు తీసుకొని గుట్టుచప్పుడు కాకుండ హైటెక్ వ్యభిచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పట్టణంలోని ఓ అపార్ట్మెంటు వెనుక ఓ వ్యక్తి ఇంటిని అద్దెకు తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం రావడంతో సిఐ బాబి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి, ఇద్దరు విటులు, ఇద్దరు మహిళలను పట్టుకొన్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలియజేశారు.

## ఆటో డ్రైవర్ ఆత్మహత్య!

కోట,జూన్ 15 ప్రభాతవార్త: మండలం కేశవరం గ్రామ పంచాయతీ పరిధిలోని కొండుగుంట గ్రామానికి చెందిన మదినేని నాగరాజు (40) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పబడ్డాడు. ఎస్.ఐ.పవన్ కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కావలికి చెందిన జ్యోతిని నాగరాజు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారికి ఇద్దరు పిలల్లు కలరు. అయితే నాగరాజు తన భార్యజ్యోతిని మద్యం సేవించి రోజు వేధించేవాడని, ఈ క్రమంలో శనివారం నాగరాజు ఇంటిపై నుంచి పక్క ఇంటి వాళ్ల తీగలు వేళ్లతున్నాయని భార్యతో గోడవ పడ్డాడు. ఈ క్రమంలో ఆటో స్టాట్ చేసి తాడుతో ఇంటిలో ఉరివేసుకున్నాడు. కుటుంబ సభ్యులు నెల్లూరులోని నారాయణ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా ఆదివారం మృతి చెందాడు. ఆమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ.పవన్ కుమార్ చెప్పారు.

## వృద్ధుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



గూడూరు, జూన్ 15 ప్రభాతవార్త: వృద్ధుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత న్యాయవాది దినకర్ తెలిపారు. ఆదివారం గూడూరు రూరల్ పరిధిలోని పోటుపాలెం గ్రామంలో 7వ సీనియర్ సివిల్ జడ్జి, సబ్ జడ్జి ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినంను నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ వృద్ధులకు అనేక రక్షణ చట్టాలు ఉన్నాయని ఏదైనా పిల్లలు నిరాధారణకు గురైన వారు పిల్లల నుండి మనోవర్తిని పొందడానికి న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందన్నారు. అలాగే వృద్ధుల దుర్వినియోగం,నిర్లక్ష్యంపై ప్రభావం చూపే సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, జనాభా ప్రక్రియల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## స్పౌజ్ ముసుగులో అక్రమాలు- సీనియర్ ఉపాధ్యాయుల ఆందోళన

కోట, జూన్ 15 ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యా యుల కౌన్సెలింగ్ నిర్వహిస్తుంది. అక్రమాలకు, అవినీతికి తావులేకుండా పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు కౌన్సెలింగ్ ద్వారా నిర్వహించాలని నిర్ణయించింది. ఆ క్రమంలో గత కొన్నిరోజులుగా ఉపాధ్యాయ బదిలీల్లో కొంతమంది భార్యభర్తలు స్పౌజ్ పాయింట్లను తమకు అనుకూలంగా ఉన్న రోడ్డు పక్కన పాయింట్లను కోరుకోవడంతో సీనియర్లుగా ఎంతోకాలం నుంచి మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడ్డదారులు తొక్కి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ముక్కంటీశుని ఆలయం... శివనామస్మరణతో పునీతం!

## -సామాన్య భక్తులకు సంకటం




శ్రీకాళహస్తి, జూన్ 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వ రాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామ స్మరణతో పునీతమైంది. ఆదివారం శివరాత్రిని తలపించింది. సామాన్యభక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ప్రణాళికలు రూపొందిస్తున్నా, ఆచరణల్లో సవాలక్ష సమస్యలు ఎదుర్కొంటున్నారు. రూ.500ల టిక్కెట్లుతో అంత రాయ దర్శనం ఏర్పాటు చేసినా ప్రత్యేక క్యూలైన్లో ఇబ్బంది పడ్డారు. దాంతో ఎఇఓలు, సూపరింటెం డెంట్లకు చుక్కలు కనబడింది. ముఖ్యంగా రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయం పెరగడంతో, ఆదివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచించిన సంస్కరణలతో ఆలయ ఆదాయాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఆదివారం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఇఓ డి.బాపిరెడ్డి వారి సిబ్బందిని పరుగులు తీయించారు.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య ఆదివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30 వేల మంది స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధి కారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో ఆరువేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. సంస్కరణలతో ప్రతి ఒక్కరు టిక్కెట్లు కొనుగోలు చేయాలనే నిబంధనలతో ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు పది వేల మందిగా ఆలయ ఇఓ బాపిరెడ్డి వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది.

# వెంకన్న సన్నిధిలో యోగాంధ్ర... యోగాతో మానసిక ఒత్తిడిపై విజయం



చంద్రగిరి, జూన్ 15 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆదివారం "యోగాంధ్ర 2025" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు ఆలయ ఆవరణలో యోగాసనాలతో శ్వాసపై నియంత్రణ పాటించారు. ఈ సందర్భంగా ఆలయ స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగాంధ్ర-2025 ప్రచారం కొరకు ప్రణాళిక, మార్గదర్శకాలను రూపొందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామాలలో మే 21 జూన్ 21 వరకు ప్రభుత్వం యోగా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో శ్రీకల్యాణ వెంకన్న ఆలయంలో విధులు నిర్వహిస్తున్న తాము "యోగాంధ్ర- 2025" పాలుపంచుకున్నట్లు వివరించారు. యోగా మానసికంగా, శారీరకంగా, ఆధ్యాత్మికంగా ఆరోగ్యానికి ఎంతో మేలును కలుగజేస్తుందన్నారు. యోగా సాధన చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని జయించడంతో పాటు కండరాలు బలోపేతమవుతాయని, రక్తపోటు నియంత్రణలోకి వస్తుందని, రక్తప్రసరణ మెరుగు పడుతుందని, శరీర బరువును నియంత్రిస్తుందని, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం రోజూ 30 నిమిషాలు యోగా కోసం కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎం.గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్స్‌స్పెక్టర్ మునికుమార్, ఆలయ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

**-తిరుచ్చి వాహనంపై కల్యాణ వెంకటేశ్వరుడు**

శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం స్వామివారు (జన్మనక్షత్రం) శ్రవణ నక్షత్రంను పురస్కరించుకుని దేవదేవుడు తన దేవేరులతో తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు.

## పుంగనూరు కవుల పాత్ర ప్రశంసనీయం

**సుద్దాల అశోక్ తేజ**



పుంగనూరు రూరల్, జూన్ 15 ప్రభాతవార్త : జిల్లా సాహిత్య చరిత్రలో పుంగనూరు కవుల పాత్ర ప్రశంసనీయమని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. భారతీయ తెలుగు రచయితల సమాఖ్య, ఎంబి కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిత్తూరులో జరిగిన కళా జ్యోతి జాతీయ పురస్కారాల రచయితల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేదిక పైన పుంగనూరు రచయితల సంఘానికి చెందిన కవులను సన్మానిస్తూ ఆయన పై విధంగా అభిప్రాయపడ్డారు. దశాబ్దాలకు ముందు నుంచి చిత్తూరు జిల్లా పుంగనూరులో సాహితీ సౌరభాలు వెల్లివిరిశాయని వ్యాఖ్యానించారు. బాడాల రామకవి, శ్రీనివాసపురం సోదరులు సమాజానికి ఆదర్శంగా నిలిచాలని అనేక రచనలు చేశారన్నారు. ఈ సందర్భంగా పుంగనూరు రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నాగరాజ పరాంకుశ, కార్యదర్శి సతీష్ కుమార్ రాజు, రచయితలు హసీనా బేగం గాయత్రి స్రవంతిలను సంఘ అధ్యక్షులు ఎంవి శ్రీధర్ రెడ్డి సమాఖ్య జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సి నారాయణస్వామి, వ్యవస్థాపకులు మద్రిపూడి దేవేంద్రరావులు కళాజ్యోతి జాతీయ స్థాయి పురస్కారాలు అందించి సన్మానించారు.

## అరవ జయపాల్‌కు తెలుగుతేజం జాతీయ అవార్డు



తిరుపతి కలెక్టరేట్, జూన్ 15 ప్రభాతవార్త : ప్రముఖ కవి, సీనియర్ పాత్రికేయులు, ప్రజా కళావేదిక చైర్మన్ అరవ జయపాల్ కు "తెలుగు తేజం" జాతీయ అవార్డు లభించింది. భారతీయ తెలుగు రచయితల సమాఖ్య, ఎంవి కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం చిత్తూరులో ఘనంగా సత్కరించారు. శ్రీ నాగయ్య కళాక్షేత్రంలో తెలుగు తేజాలకు కళాభిషేకం, కళాకారుల సమ్మేళనం, జాతీయస్థాయి ద్వి శతాధిక కళాకారుల మహోత్సవం వైభవంగా సాగింది. భారతీయ తెలుగు రచయితల సమాఖ్య జాతీయ అధ్యక్షులు డాక్టర్ సి. నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ నటుడు, నటకిరీటి డాక్టర్ గద్దె రాజేంద్రప్రసాద్, ప్రముఖ సినీ గేయ రచయిత జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు డాక్టర్ జి. సుబ్రమణ్యం, రచయితల సమాఖ్య వ్యవస్థాపకులు డాక్టర్ మద్రిపూడి దేవేంద్రరావు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ఖిసంఘమిత్రఖి ఎం.వి శ్రీధర్ ఒడ్డి తదితరులు పాల్గొన్నారు. మారిషస్ లోని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఈ కార్యక్రమం నమోదయిందని నిర్వాహకులు తెలిపారు. విద్య, సాహిత్యం, కళలు, జర్నలిజం, సమాజసేవా రంగాల్లో అరవ జయపాల్ బహుముఖ సేవలందిస్తు న్నారని వక్తలు ప్రశంసించారు. ప్రజా కళావేదిక చైర్మన్ గా, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, రాయలసీమ అధ్యక్షులుగా, తిరుపతి జిల్లా అధ్యక్షులుగా విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో 48 గంటల పాటు శ్రీశ్రీ కళావేదిక నిర్వహించిన ప్రపంచ రికార్డు కార్యక్రమంలో జయపాల్ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలుగు భాష, సాహిత్యం, కళలను పాఠశాల స్థాయి నుంచి ప్రోత్సహించేందుకు ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని వివరించారు. జయపాల్ కు జాతీయ అవార్డు రావడం పట్ల ఏపీ సాహిత్య అకాడమీ పూర్వ సభ్యులు, ప్రముఖ రచయిత విఆర్ రాసాని, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. తన సేవలను గుర్తించి ఖితెలుగుతేజంఖి జాతీయ అవార్డుతో సత్కరించడం పట్ల జయపాల్ ధన్యవాదాలు తెలిపారు.

# గూడూరు డివిజన్

## ఎస్సీ,ఎస్టీ కేసుపై డిఎస్పీ విచారణ!



చిట్టమూరు,జూన్ 15 ప్రభాతవార్త : మండలంలోని పెద్దదరఖాస్తు గ్రామంలో ఈనెల 9న జరిగిన సంఘటనపై నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుపై ఆదివారం గూడూరు డిఎస్పి గీతకుమారి విచారణ చేపట్టారు. బాధితులు,పోలీసుల కథనం మేరకు బాధితుడు తిరుపాలయ్యకు, రెడ్డి కులానికి చెందిన మల్లీశ్వరమ్మకు భూమి లీజు, ఇంటి గొడవ వివాదం గత కొంత కాలంగా జరుగుతుంది. దీంతో గ్రామానికి చెందిన మొద్దు మునిరత్నం,ముద్దురెడ్డి వెంకటసుబ్బారెడ్డిలతో 9వ తేదీ సాయంత్రం బాధితుడు తిరుపాలయ్య ఇంటికి మల్లేశ్వరమ్మ వెళ్ళింది. ఇరువురి మధ్య పంచాయితీ జరుగుతున్న సమయంలో మల్లీశ్వరమ్మ ఒక్కసారిగా లేచి తిరుపాలయ్య చెంపపై కొట్టడంతో పాటు ఏమి జరిగిందో తెలుసుకునేందుకు వచ్చిన కుమారుడు సింహాద్రిపై చెప్పు ఎత్తుకొని కొట్టబోయినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే గ్రామపుర వీధిలో పెద్దగా అరుస్తూ మాల నా కొడుకు పొగరు అనిగిందంటూ నానా దుర్భాషలాడడంతో పెద్దమనుషులుగా వచ్చిన ఇరువురు మల్లీశ్వరి దుశ్చర్యలకు భయపడి ఆమెను తీసుకుని వెళ్ళిపోయారు. కోటపూరి తిరుపాలయ్యపై కోట మండలం, ఊనుగుంటపాలెం గ్రామానికి చెందిన మల్లీశ్వరమ్మ బాధితుడు ఇంటివద్దె కులం పేరుతో దూషించి, నలుగురిలో అవమానిస్తూ, దుర్భాషలాడి, అడ్డువచ్చిన తన కుమారుడిపై చెప్పుతో కొట్టేందుకు సిద్ధపడిన నేపథ్యంలో వారు పోలీసులను న్యాయం కోసం ఆశ్రయించారు. దీంతోనమోదైన కేసుపై డిఎస్పి ఆదివారం దరఖాస్తు గ్రామంలో పర్యటించి పలువురు సాక్షులను, కాలనీలోని చుట్టుప్రక్కల వారిని విచారించి వాంగ్మూలం తీసుకున్నారు. డీఎస్పీతో పాటు స్థానిక ఎస్ఐ చిన్న బలరామయ్య, వీఆర్వో కోటయ్య,తదితరులు ఉన్నారు.కాగా పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితులతో పాటు దళిత సంఘాలు కోరుతున్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న కారు



పెళ్లకూరు,జూన్ 15 ప్రభాతవార్త : మండలంలోని పెన్నేపల్లి వద్ద జాతీయ రహదారిపై ఆదివారం సాయంకాలం తిరుపతి నుండి నెల్లూరు వైపు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు రోడ్డుకు ఉన్న డివైడర్ను ఢీకొని నుజ్జునుజ్జయింది ఈ కారులో 9 మంది ప్రయాణిస్తుండగా అందులో నలుగురికి మాత్రం స్వల్ప గాయాలయ్యాయి మిగతావారు క్షేమంగా బయటపడ్డారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## శ్రీవారి సేవలో 'షష్టిపూర్తి' బృందం



తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి: కుటుంబ వ్యవస్థలో ఒక మనిషి జీవితం ఆధారంగా తీసిన కుటుంబచిత్రం "షష్టిపూర్తి"అని సినీనటుడు రాజేంద్రప్రసాద్ తెలిపారు. చిత్రబృందం ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు.

## "యోగా"ఆసనాల్లో...

## పంతజలి యోగాప్రతినిధులు



తిరుపతి,జూన్ 15ప్రభాతవార్త: యోగా ఆసనాల్లో పతంజలియోగా ప్రతినిదులు కైలాష్‌ప్రభాకర్, తంగరాజు సత్యనారాయణ, రామకృష్ణరాజు, ఉమ ,హరి, రాదిక ,కిరణ్ భాగస్వాములయ్యారు. అంతర్జాతీయ యోగా మాసాన్ని పురస్కరించుకుని పతంజలి యోగా శిక్షకురాలు ఉమ,రాధిక, కిరణ్ యోగసనాలు చేయిస్తున్నారు.

## డీఐపీఆర్ఓ బాలకొండయ్య అనంతపురం జిల్లాకు బదిలీ



తిరుపతి కలెక్టరేట్, జూన్ 15 ప్రభాతవార్త : ఏపీకి తిరుపతి జిల్లా కొత్తగా ఏర్పడిన తర్వాత డీఐపీఆర్ఓగా పనిచేసిన బాలకొండయ్య ఆదివారం అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. తాను పనిచేసిన కాలంలో తనకు సహకరించిన జిల్లా కలెక్టరేట్, జిల్లా అధికారులు, అనధికారులు, సిబ్బందికి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి, అలాగే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా తాను డీఐపీఆర్ఓగా పనిచేసిన కాలంలో తిరుపతి జిల్లా పరిధిలోని మీడియా మిత్రులు అందించిన సహకారానికి బాలకొండయ్య మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా తాను పనిచేస్తున్న కాలంలో ఆరోగ్యాన్ని సైతం పక్కన బెట్టి అధికారులు సేవా పరమావధిగా అంతే కాకుండా ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం, కూటమి పెద్ద చెప్పిన పనులు తు.చ తప్పకుండా ఆచరించి అందరిని మనస్సులను ఆకట్టుకున్న ఏకైన వ్యక్తి బాలకొండయ్య. ఇలాంటి అధికారి తిరిగి తిరుపతి జిల్లాలో పనిచేయాలని తోటి ఉద్యోగులు, జిల్లా అధికార యంత్రాంగం, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు వ్యాఖ్యానించడం ఆయన పనితీరుకు నిదర్శనమని ఈ సందర్భంగా బాలకొండయ్యను అందరూ కొనియాడడం కొసమెరుపు.

## నేటి పీజీఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి**



తిరుపతి కలెక్టరేట్, జూన్ 15 ప్రభాతవార్త : ప్రతి సోమవారం జిల్లా కేంద్రం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాలల నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నేడు సోమవారం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## శ్రీసిటీకి రెడ్‌క్రాస్ పురస్కారం




సత్యవేడు, జూన్ 15 ప్రభాతవార్త: శ్రీసిటీ నిర్వహించిన రక్తదాన శిబిరం రాష్ట్రంలో అత్యుత్తమ రక్తదాన శిబిరాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ మేరకు 2025 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖచే ఉత్తమ పురస్కారం అందుకుంది. గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ఈ అవార్డును ప్రదానం చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్, ఇసుజు మోటార్స్ ఇండియా, యాక్సెలెంట్, ఫార్మాసైన్స్ ప్రతినిధులు అవార్డును స్వీకరించారు.పై కార్యక్రమంలో పలువురికి పురస్కారాలు పంపిణీ చేయగా 2023-24 సంవత్సరానికి ఒకే శిబిరంలో సేకరించిన అత్యధిక రక్త యూనిట్లు విభాగంలో శ్రీసిటీ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇది సామాజిక బాధ్యత, ప్రజారోగ్యం పట్లశ్రీసిటీ నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. రెడ్‌క్రాస్ అవార్డు పట్ల సంతోషం వ్యక్తం చేసిన శ్రీసిటీ డైరెక్టర్(సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి,ఈ గుర్తింపు పారిశ్రామిక అభివృద్ధి సామాజిక నిబద్ధతతో కలసి నడవాలనే తమ నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుందన్నారు. ప్రాణాలను కాపాడే లక్ష్యంతో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో చేతులు కలిపిన తమ ఉద్యోగులు, పరిశ్రమల కార్మికులందరికి

**CHANGE OF NAME**

I. **KANAPARTI GURAVA REDDY**, S/o Kanaparti Ramana Reddy, R/at DNo.16-9, Darga mitta, Srikalahasti-517 640, Tirupati Dist.AP. I have changed my name to **KANAPARTHI GURAVA REDDY** hence forth, I will be known as KANAPARTHI GURAVA REDDY S/o **KANAPARTHI RAMANA REDDY**